నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# నగరనిజం

www.nagaranijam.com   అక్షరనిజం నగరనిజం   తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 344 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 3 సోమవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## బడా కార్పొరేట్ల కోసం తెచ్చిన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి: తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి బాలపీర్



కొల్లాపూర్ మార్చి 2 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పెద్దకొత్తపల్లి మండల పరిధిలో ని కల్వకుల్ గ్రామంలో రైతు సంఘం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి బాలపీర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 2024 నవంబర్ 24న విడుదల చేసిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం ముసాయిదాపై వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు అభిప్రాయాలు కోరుతూ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా రైతాంగం చేసిన పోరాట ఫలితంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలను మార్కెటింగ్ విధానాల రూపంలో అమలు చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇది రైతుల కోసం కాకుండా కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం రూపొందించిన ముసాయిదా అని వారు తెలిపారు. అదేవిధంగా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భారతదేశంలో ఉన్నటువంటి వ్యవసాయం అంతా కూడా ప్రైవేటీకరణ చేసే ప్రయత్నంలో ఉందన్నారు ప్రైవేటీకరణ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను సకాలంలో నిలువచేసే అవకాశాలను కోల్పోతుందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు భద్రత ఇవ్వాలని రైతులు పండించే అన్ని పంటలు కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని మద్దతు ధరలు లెక్కింపులో డాక్టర్ ఎంఎస్ స్వామి నాదన్ సిఫార్సు చేసినట్టుగా సి2 పైన 50 శాతం కలిపి మద్దతు ధరను ప్రకటించాలన్నారు. పంట రుణాలను మాఫీ చేస్తూ చట్టం తేవాలన్నారు అన్ని పంటలకు బోనస్ భీమ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శంకర్ కురుమూర్తి శంకరయ్య నాగేష్ రాము మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుల కుటుంబాలను ఆదుకున్న మిత్రులు

- **2006 - 2007**








నారాయణ పేట మార్చి 2,( నగర నిజం):నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్న కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006 2007 సంవత్సర విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దాదాపు 100 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఒకరి కష్ట సుఖాలు మంచి చెడులు తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారికి విద్యాబోధనలు చేసిన ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించుకున్నారు. అలాగే అనారోగ్య రీత్యా చనిపోయిన మిత్రులను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలను మేమున్నామంటూ భరోసా కల్పించుకుంటూ ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి మిత్రులు నలుగురు మిత్రులు అకాల మరణంతో మా అందరికీ దూరమయ్యారని బాధను పంచుకున్నారు. అందరం వారి కుటుంబాలకు మిత్రుడు రియాజ్ కూ గురు ఆడపిల్లల ఉండడంతో 50 వేల ఫిక్స్ డిపాజిట్ చేశారు. అలాగే అంగడెల్లి రాజు కుటుంబానికి కూడా 50,000 ఆర్థిక సాయంని అందించారు. అబంగాపూర్ దస్తప్ప కుటుంబానికి 15000. లతా కుటుంబానికి 15000 సాయాన్ని అందిస్తూ ఎల్లవేళల మీకు ఎలాంటి ఆపదనిచ్చిన మిత్రులకు మేమున్నామని భరోసాని కల్పించారు. భవిష్యత్తులో కూడా మన మిత్రులందరికీ ఎవరికి ఆపద వచ్చినా ఒకరికొకరు కష్టసుఖాలు పంచుకునే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగించుకుంటామని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో వందమంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి





మేడిపల్లి,మార్చ్ 2(నగరనిజం):ఉచితహెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.ఈ మేరకుమిరాకిల్ హాస్పిటల్ఆధ్వర్యంలో కమలానగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ఆదివారం ఆయనప్రారంభించారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ... రోగిప్రాథమిక స్థాయిలోవైద్య పరీక్షలు,మెరుగైన వైద్యంతీసుకోవడం వలనఅనేకరోగాల భారినుండి ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశంఉంటుందన్నారు.ముఖ్యంగా మహిళలుతమ కుటుంబానికి అవసరమైన అన్నిరకాల సేవలు అందించి, వారి ఆరోగ్యంను విస్మరిస్తున్నారని అన్నారు. ఇలాంటి హెల్త్ క్యాంపులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్యామల నర్సింహా, రమేష్,యాదగిరి, మిరాకిల్ హాస్పిటల్ ప్రతినిధులువరప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

## నర్వ ఎస్సైని సస్పెండ్ చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతి

- **మక్తల్ ఎమ్మెల్యే వ్యవహార శైలి పైన విరుచుకుపడ్డ బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి**







నారాయణపేట, మార్చి 2, (నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మక్తల్ శాసన సభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి యొక్క నిరంకుశ వైఖరికి నిరసనగా నర్వ మండలకేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తా దగ్గర ధర్నానిర్వహించి ఏమ్మెల్యే గారి మీద వచ్చిన అవినీతి కథనానికి మా బీజేపీ పార్టీ కార్యకర్తలకి ఎలాంటి సంబంధం లేదని డాక్టర్ శ్రీ బాబాసాహెబ్ అంబెద్కర్ గారికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం పాత్రికేయ మిత్రుల సమావేశంలో మాట్లాడిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డ్ మరియు బీజేపీ నాయకులు.గత 20 రోజులుగా మక్తల్ శాసన సభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారి సంవత్సర కాలంపైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విసుగు చెంది ఎమ్యెల్యే గారి పాలన మీద నాలుగు పేజీల కథనం రాసి సోషల్ మీడియా ద్వారా బహిర్గతం చేసినారు.ఇట్టి విషయాన్ని ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, ప్రింట్ మీడియా ద్వారా 15 రోజుల క్రితమే సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన విషయం జగమెరిగిన సత్యం కాదంటారా ఎమ్యెల్యే గారు.ఎమ్మెల్యే గారికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉంటే మీ యొక్క అవినీతిని బయటపెట్టిన మీ సొంత పార్టీ కార్య కర్తలని వదిలేసి, మీ వ్యవహారాన్ని బహిర్గతం చేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళని అడగకుండా ఇన్ని రోజుల వరకు ఎందుకు పట్టించుకోలేదు.సోషల్ మీడియాలో వచ్చిన పేపర్లని మా బీజేపీ కార్యకర్త రెండురోజులక్రితం గ్రూప్ లో పెట్టిండు అని మీ యొక్క మ్మెల్యే పవర్ని ఉపయోగించి నర్వ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి కేసులు పెట్టించే నీచ సంస్కృతికి తెర తీసావు.ఇలాగె మీయొక్క సంస్కృతి కొనసాగిస్తే ఊరుకునేది లేదని, తగిన గుణపాఠం చెబుతామని ఈసందర్భముగా హెచ్చరించిన బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డిమీ ఎన్నికలముందు మీరు ఇచ్చిన గ్యారంటీలను, హామీలను తుంగలో తొక్కి, ప్రతిపక్షమే లేకుండా చేస్తా అని, నన్నెవరూ ఏమీ చేయరని విర్రవీగుతున్న మీకు మక్తల్ నియోజక వర్గ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి ఎదురు చూస్తున్నారని గుర్తు చేస్తూ, బీజేపీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని మనకు శ్రీమతి డీకే.అరుణమ్మ అక్క మరియు బీజేపీ అధిష్టానం అండదండలున్నంత వరకు ఇట్లాంటి ఎమ్యెల్యేల పప్పులుడకవని ధైర్యం చెప్పిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బ్లంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి. నర్వ ఎస్సై పై నారాయణ పేట జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నట్లు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో నర్వ మండల బీజేపీ అధ్యక్షుడు టి అజిత్ సింహ రెడ్డి,ఆత్మకూరు మండలాధ్యక్షుడు అశోక్ భూపాల్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనోహర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవికుమార్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆంజనేయులు ముదిరాజ్, అప్పంపల్లి మాజీ సర్పంచ్ సంజన్నగారి వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి లక్ష్మికాంత్,విజయ్ రామ్, రాంపురం నాగేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,యాది రెడ్డి, సతీష్,కురుమూర్తి, రాజేష్, భూత్ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల పంపిణీ




నారాయణపేట,మార్చి 2,( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో శివరాత్రి జాగరణ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు భరతనాట్యం వివిధ కార్యక్రమాలను స్థానిక శివాలయం దగ్గర నిర్వహించడం జరిగింది అందుకు ప్రతిభ స్కూల్ విద్యార్థులను మరియు కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డిని వీరశైవ సమాజం సభ్యులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ శివకుమార్ మరికల్ గ్రామ అధ్యక్షులు జి జగదీశ్వర్ మరికల్ మండల అధ్యక్షులు లక్కాకుల తిప్పయ్య మాజీ ఉపసర్పంచ్ శెట్టి వీర బసంత్ పాల్గొనడం జరిగింది.

## నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- **పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట,మార్చి 2, (నగరనిజం):ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా లిఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నారాయణపేట, మార్చి 2(నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. మరికల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మరికల్ మండల కేంద్రంలో నివాసముంటున్న అనూష (40) అనే మహిళ ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు లారీ దిక్కున సంఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. అనూషను చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్లు మరికల్ ఏ ఎస్సై ఎల్లయ్య తెలిపారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నారాయణపేట జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- **పెండింగ్ లో ఉన్న ఐదు డి ఏ లను వెంటనే చెల్లించాలి**
- **పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి**




నారాయణపేట,మార్చి 2( నగరనిజం ): నారాయణపేట జిల్లాలోని మక్తల్ లో జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 3.వ జిల్లా కౌన్సిల్లో నూతన నారాయణపేట జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎన్నికల నిర్వహకులుగా టి శ్రీశైలం (రాష్ట్ర ఉపాధ్యక్షులు)జే.రామస్వామి(రాష్ట్ర కార్యదర్శి)ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

- **జిల్లా నూతన కమిటీలో...**

జిల్లా ప్రధాన కార్యదర్శిగా- సూర్యచంద్రఅధ్యక్షురాలుగా-హైమావతిఉపాధ్యక్షులుగా- చెన్నయ్య,స్పందనకార్యదర్శులుగా- శ్రీవిద్య, మౌనిక,వై చంద్రశేఖర్.రాష్ట్ర కౌన్సిలర్స్ గా- పరంధాములు,వెంకట్రాములుఆడిట్ కమిటీ కన్వీనర్ గా అమ్మన్న ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు శ్రీశైలం,జే.రామస్వామి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డీఎలను వెంటనే విడుదల చేయాలని,నూతన పిఆర్సి ని ప్రకటించాలని, విద్యా రంగానికి బడ్జెట్లో సరిపోయే విధంగా నిధులను కేటాయించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యలో మతోన్మాద పోకడలు పెరుగుతున్నాయని, నూతన జాతీయ విద్యా విధానం 2020) పేరుతో మహిళలకు,దళిత బి.సి లకు,పేదలకు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని, ఇలాంటి విధానాలను ఉపాధ్యాయులు ఐక్యంగా ఎదుర్కొనాలని అందుకు వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు.డి.టి.ఎఫ్ కు స్పష్టమైన సామాజిక, రాజకీయ లక్ష్యాలు ఉన్నాయని,

- **కామన్ స్కూల్ విద్యా విధానం,శాస్త్రీయ విద్యావిధానం,**

లక్ష్యం కాగా, ప్రజల యొక్క ప్రజాస్వామిక ఆకాంక్షలు నెరవేరడం కోసం,ముఖ్యంగా అందరికీ ఉచిత నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించడం కోసం డి టి ఎఫ్ ఉద్యమిస్తుందని,వారు తెలిపారు.కొత్తగాఎన్నికైన అధ్యక్ష ,కార్యదర్శులు మాట్లాడుతూ,ఇతర సంఘాలతో పోల్చుకుంటే లో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉంటుందని, అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ సమస్యలపై ,సంక్షోభాలపై డి.టి.ఎఫ్ తన ప్రాపంచిక దృక్పథంలో భాగంగా, స్పాంటేనియస్ గా స్పందిస్తుందని. ప్రజాస్వామిక విలువల కోసం నిలబడుతుందని, సంఘం యొక్క మూల సూత్రాలైనా వృత్తి నిబద్ధత. సామాజిక బాధ్యతలను పునాదిగా చేసుకుని ఉపాధ్యాయుల,విద్యార్థుల, సమస్యలపై పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ సీనియర్ సభ్యులు) మరియు డి టి ఎఫ్ మండల బాధ్యురాలు పరంజ్యోతి, ఉపాధ్యాయులు కవిత,శిరీష. వై చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్త పట్నాయక్





నారాయణపేట,మార్చి 2,( నగర నిజం ):భయాందోళనలను దూరం చేసుకుని ఒత్తిడిని అదిగమనిస్తూ పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలో గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ శ్రద్ధ, ఏకాగ్రతను కలిగి పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. 22 సంవత్సరాలుగా నిర్విరామంగా విద్యార్థుల కోసం టెస్టును నిర్వహించడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో ఇప్పటికే సిలబస్ పూర్తి కావడంతో రివిజన్ పై దృష్టి సారించాలని, గ్రాండ్ టెస్ట్ లపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఇలాంటి పోటీ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులు తమ స్థాయిని గుర్తించి, వార్షిక పరీక్షలకు మరింత సిద్ధం కావడానికి దోహదం చేస్తాయన్నారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షల సమయంలో ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని, మిత ఆహారాన్ని తీసుకోవాలని, యోగ, వ్యాయామం, ధ్యానం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా టాపర్లుగా నిలిచిన ముగ్గురు ప్రభుత్వ, మరో ముగ్గురు ప్రైవేటు విభాగాల్లోని విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాలి ఎమ్మెల్యే చిట్టెం ఫర్ణికరెడ్డిపదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణపేట జిల్లా రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలవాలని ఎమ్మెల్యేచిట్టెం ఫర్ణికరెడ్డి కోరారు. పూసల్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ క్రమంలో జిల్లాలోనూ విద్యారంగంలో బాలికలదే పై చేయిగా ఉందని అన్నారు. టెన్త్ పరీక్షలతోపాటు భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించే విధంగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు సైతం బాలిక విద్యను ప్రోత్సహించాలని, అన్ని విషయాల్లోనూ అమ్మాయిలకు తోడ్పాటున అందించాలని కోరారు. ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం పాఠశాలల వారీగా టాపర్లకు బహుమతులు అందించారు.

### మానవతా విలువలు కలిగి ఉండాలి

విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరిచదువుతో పాటు విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలని విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరి అన్నారు. పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు నిర్వహించిన ప్రేరణ తరగతులకు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లలకు సాంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తి, గౌరవం కలిగి ఉండాలన్నారు. సెల్ ఫోన్, టీవీలకు బానిసలు కాకుండా పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి ఓ మంచి గురువును కలిగి ఉండడం అన్నిటికంటే గొప్పనైన వరం అన్నారు. పరీక్షల సమయంలో మంచి ఆహారం, చక్కటి నిద్ర ఉండాలని, నిర్లక్ష్యం లేకుండా చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. అంతకుముందు టెన్త్ విద్యార్థులకు వార్షిక పరీక్షలలో వ్యవహరించే విధానాలపై సూచనలు చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన బుక్ లెట్ విధానం, ఓఎంఆర్ షీట్ పై అవగాహన కల్పించారు. విషయాల వారీగా సీనియర్ సబ్జెక్ట్ టీచర్లు మెలకువలను తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, నిర్వాహకులు షేర్ పారిజాత, కృష్ణారెడ్డి, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి నాగార్జున్ రెడ్డి, ఏపీవో సురేష్, ఎంఈఓ బాలకిష్టప్ప, డీఎస్ఓ భాను ప్రకాష్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా, రఘురామేశ్వర్, రాజేష్ కుమార్, కేశవ్, కనకప్ప, సాక రవి, కృష్ణ, గోపాల్, భగవంతు రెడ్డి పాల్గొన్నారు.

# లలితాంబిక పీఠాధిపతి దర్శనం చేసుకున్న కొండా పరమేష్ గౌడ్

- మహా కుంభమేళా తీర్థయాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న బీజేపీ నేత పరమేష్ గౌడ్
- కుటుంబ సమేతంగా పీఠాధిపతిని దర్శించుకున్న కొండా





రాజేంద్రనగర్, మార్చి 2(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ ఆదివారం నాడు శ్రీ లలితాంబికా పీఠాధిపతి శ్రీ సంపూర్ణానందగిరి స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా హైదరాబాద్ కూకట్ పల్లి లోని స్వామివారి ఆశ్రమానికి వెళ్లిన కొండా పరమేష్ గౌడ్.... ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ మహా కుంభమేళా తో పాటు పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకుని రెండు రోజుల క్రితం హైదరాబాద్ చేరుకున్నారు.పుణ్యక్షేత్రాల దర్శనం పూర్తి కావడంతో ఆదివారం నాడు ఆయన కూకట్పల్లి లోని శ్రీ జగద్గురు లలితాంబిక ఆశ్రమానికి వెళ్లిన కొండా పరమేష్ గౌడ్.... పీఠాధిపతి శ్రీ సంపూర్ణానందగిరి స్వామివారిని దర్శించుకున్నా. ఈ మేరకు ఆశ్రమం లోని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. మహా కుంభమేళా, కాశీ, అయోధ్య తీర్థయాత్రలు పూర్తి చేసుకున్నాక తమ గురువుగారైన శ్రీ లలితాంబికా పీఠాధిపతి శ్రీ సంపూర్ణనందగిరి స్వామి వారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు కొండా పరమేష్ గౌడ్. లలితాంబికా పీఠాధిపతి శ్రీ సంపూర్ణానందగిరి స్వామి దక్షిణాది పర్యటనను పూర్తిచేసుకుని రేపు ఉత్తరాది పర్యటన బయలుదేరుతున్నారని, ఈ నేపథ్యంలో స్వామివారిని దర్శించుకుని వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. గత ఫిబ్రవరి మాసంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో పరమేష్ గౌడ్ నూతన గృహప్రవేశ మహోత్సవానికి శ్రీ లలితాంబికా పీఠాధిపతి జగద్గురు శ్రీ సంపూర్ణానందగిరి స్వామి స్వయంగా హాజరైన విషయం తెలిసిందే.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్

- శంషాబాద్ విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ నారాయణ రెడ్డి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్



రాజేంద్రనగర్, మార్చి 2(నగరనిజం ప్రతినిధి):ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ ఒకరోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్ చేరుకున్నారు. ఆదివారం నాడు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ కు శంషాబాద్ విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ లోని ఐఐటి లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకై ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ ఒకరోజు పర్యటన నిమిత్తం ఆదివారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# తూప్రాన్ గీతా స్కూల్లో ఘనంగా ఫేర్ వెల్ వేడుకలు




మెదక్ బ్యూరో / నగర నిజం తూప్రాన్: గీతా స్కూల్ లో ఫేర్ వెల్ పార్టీ ఘనంగా జరిగింది. పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందోత్సాహాల నడుమ జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ పదవతరగతి అనేది ప్రతి విద్యార్థికి కీలక దశ అని, బాల్యస్మృతులన్ని ఇక్కడే పురుడుపోసుకుంటాయని అన్నారు.ప్రతి విద్యార్థి జీవితంలో ఎదిగి,ఒదిగి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి. హెచ్. వెంకట కృష్ణారావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను మర్యాద పూర్వకంగా కలిసిన కమిటీ సభ్యులు

- జర్నలిస్టుల సంక్షేమానికీ, అభివృద్ధికి పాటు పడాలని కమిటీ సభ్యులకు గవర్నర్ సూచన.



హైదరాబాద్.మార్చ్.2 (నగరనిజం న్యూస్): తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు శనివారం రాజ్ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసిన కమిటీ సభ్యులు. జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు, దాని కార్యకలాపాలను గవర్నర్ కు సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు వివరించారు. 1964 లో ఏర్పడిన సొసైటీ మూడు కాలనీల ఏర్పాటు, అక్కడ జర్నలిస్టుల సంక్షేమంకోసం సొసైటీ చేస్తున్న పనులను వారికి తెలియజేశారు. అలాగే ఇండ్ల స్థలాల కోసం సుమారు 950 మంది జర్నలిస్టులు వెయిటింగ్ లిస్ట్ లో ఉన్నట్లు చెప్పారు. తెలంగాణలో జర్నలిస్టుల స్థితిగతులు, సుప్రింకోర్టు కేసు, మీడియా పరిస్థితులపై గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టుల కాలనీ సంక్షేమ, అభివృద్ధికి పాటు పడాలనీ నూతన కమిటీకి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూచించారు. నూతన కమిటీ చేస్తున్న పనులను అడిగి తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఎం. రవీంద్రబాబు, ఉపాధ్యక్షుడు ఎం. లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి డా. చల్లా భాగ్యలక్ష్మీ, కోశాధికారి భీమగాని మహేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు .

# పామాపురంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




వనపర్తి మార్చి 2 (నగరనిజం న్యూస్ ) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పామాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు కలెక్టర్, డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం ఆకర్షించింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, కలెక్టర్ గా శ్రీ వల్లి, డీఈవోగా అబ్దుల్ ఇమ్రాన్, ఎం.ఇ.ఒ.గా శ్రీకాంత్, గజిటెడ్ హెచ్.ఎంగా చందులతో పాటు మొత్తం 26 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. డీఈవోగా, ఎంఈవోగాలు పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేసి భళా అన్పించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు గా బోధించిన, మరియు ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు షీల్డ్,బహుమతులు అందజేశారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు.కార్యక్రమం లో పాఠశాల హెచ్. ఎం. రవి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేసి కొరివితో తలగోకుకున్నారు

- కాంగ్రెస్ పార్టీ కనుమరుగయే సమయం దగ్గరలోనే ఉంది
- రాబోయేది బిసిల రాజ్యమే..
- బీసీ ఉద్యమ నేత భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్



హైదరాబాద్ మార్చి 2 (నగరనిజం న్యూస్ ) నిరంతరం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక బిసి ఉద్యమాల పులిబిడ్డ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అంటే కాంగ్రెస్ పార్టీలో ఉండే బీసీల అందరిని సస్పెండ్ చేసినట్లేనని బీసీ ఉద్యమ నేత భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారంబషీర్ భాగ్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీసి ల హక్కుల గురించి మాట్లాడితే తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం కొరివితో తలగోకుకొనడమే నన్నారు. దీనిని బట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీకి బీసీలు అంటే చిన్న చూపు చూస్తు అవమానపరుస్తున్నారని గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డిని కోమటిరెడ్డివెంకటరెడ్డి. రాజగోపాల్ రెడ్డి. ఉత్తంకుమార్ రెడ్డి. రేవంత్ రెడ్డి పైన తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎటువంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టలేదు అన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన తీన్మార్ మల్లన్న బిసి హక్కుల గురించి మాట్లాడితే ను పార్టీ నుండి సస్పెండ్ చేసి అవమానపరిచారని భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బిసి ల పక్షాన తీన్మార్ మల్లన్న చేసిన కృషి ఎంతో వేల కట్టలేనిదని అన్నారు. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం ద్వారా మల్లన్నకు ఎటువంటి నష్టం లేదని బిసి ల రాజ్యాధి కారానికి మార్గం సుగుణమైందని అన్నారు. అధికారంలోకి రావడానికి ఆయన గొంతుకను వాడుకొని ఇవాళ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అంటే కాంగ్రెస్ పార్టీకి బిసి ల పట్ల కున్న చిత్తశుద్ధి విశ్వసనీయత తేటతెల్లమైందన్నారు.రాహుల్ గాంధీ ఆదేశాలను దిక్కరించి తెలంగాణలో రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ మండిపడ్డారు. తీన్మార్ మల్లన్న గత కేసీఆర్ ప్రభుత్వా అవినీతిని అన్యాయాన్ని ఎత్తి చూపి ఎదిరించి ప్రజలకు వివరించి చెప్పి బిఆర్ఎస్ పార్టీని మట్టి కరిపించాడని రాబోయేది బిసిల రాజ్యమని అదే పరిస్థితి భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి కూడా వర్తిస్తుందని భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ హెచ్చరించారు.

# మదనం గంగాధర్‌కు ఎమ్మెల్యే కోటా క్రింద ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి

- తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ



హైదరాబాద్ మార్చి 2 (నగరనిజం న్యూస్ )వి ఆర్ ఎస్ డీఎస్పీ మదనం గంగాధర్కు ఎమ్మెల్యే కోటా క్రింద ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం బర్కత్ పురా సామాజిక భవన్లో ఏర్పాటుచేసిన ప్రజాసంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇప్పటికే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎస్సీ ఉపకులాలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పిస్తామని ప్రకటించారు. అయితే, బెడ బుడగజంగం కులానికి ఇప్పటి వరకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. ఈ నిర్లక్ష్యనికి ముగింపు పలుకుతూ, సంచార జాతి అయిన బెడ బుడగజంగం కులానికి చెందిన మదనం గంగాధర్ గారికి ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని డిమాండ్ చేశారుమదనం గంగాధర్కు ఎందుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి? అట్టడుగు సామాజిక స్థితిలోనుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి మదనం గంగాధర్ . అత్యంత వెనుకబడిన సమాజం నుంచి వచ్చి, తన కృషితో డీఎస్పీ స్థాయికి ఎదిగిన వ్యక్తి. బెడ బుడగజంగంకులానికి చెందిన తొలి పోలీసు అధికారి అన్న ఘనత ఆయనదే.పోలీస్ శాఖలో 26 సంవత్సరాలు నిబద్ధత తో విధులు నిర్వర్తిస్తూ, దాదాపు 200 అవార్డులు మరియు రివార్డులు అందుకున్నారు. తన సేవల వల్ల అనేకమంది ప్రజలు లబ్ధి పొందారు.ఉద్యోగాన్ని వదిలి ప్రజా సంక్షేమం కోసం ముందుకొచ్చిన నాయకుడు అధికారి హోదాలోనే కాకుండా, ప్రజా సేవకుడిగా మారాలని నిర్ణయించుకుని, డీఎస్పీ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలరాజు కొండరాజు నందిగంటి కొండలరావు పుష్పావతి నవీన్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గులో వి-కేఫ్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 2 నగర నిజం యువత స్వశక్తితో తమ కాళ్లపై తమ నిలబడి సొంతంగా వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలో వి-కేఫ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఆగడుకుంటూ నవీన్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీని వి-కేఫ్ యాజమాన్యం సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొని వి-కేఫ్ ను ప్రారంభించారు. మంచి వ్యాపారం చేసి, ప్రజల మన్ననలు పొంది, వ్యాపారాన్ని మరింత విస్తృతం చేయాలని వికేఫ్ యజమాని వినోద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, మాజీ సర్పంచులు బందు లాల్, ఉమెంతల్ నర్సిములు, బిఆర్ఎస్ నాయకులు చందు, ప్రశాంత్, శ్రీకాంత్, గౌడ్ బాల్ రాజ్, కరాటే రమేష్ , ఉమెంతల్ క్రిష్ణ, శ్రీకాంత్, దినేష్, సుధీర్, గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా భగవాన్ రామకృష్ణ 190వ జయంతి వేడుకలు

- ధ్యాన మందిర నిర్మాణానికి యాభై వేల చెక్కును అందజేసిన అరుసం రేవతి
- అభినందనలు తెలియజేసిన సేవా సమితి అధ్యక్షులు కటంగూరు ఎస్ ఎన్ రెడ్డి






హనుమకొండ మార్చి 2 (నగరనిజం న్యూస్ )భగవాన్ శ్రీ రామకృష్ణుల 190 వ జన్మదినోత్సవ వేడుకలు శ్రీరామకృష్ణ సేవాసమితి హనుమకొండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురుదేవుల జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం అసంత ఆశ నిలయంలో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థినులకు మరియు కాజీపేట రైల్వే స్టేషన్ లో నిరుపేదలకు ఉచితంగా డ్రై ఫ్రూట్స్ పండ్లు చెద్దర్లు పంపిణీ చేయడం జరిగింది. సాయంత్రం స్థానిక రెడ్డి కాలనీలో గల భగవాన్ శ్రీ రామకృష్ణుల ధ్యాన మందిరంలో భక్త సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు శ్రీ కట్టంగూరి సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణుల జీవితం భావితరాలకు ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. కె.ఎల్.ఎన్.రెడ్డి కాలనీలో గల భగవాన్ శ్రీ రామకృష్ణుల ధ్యాన మందిరం వరంగల్, హనుమకొండ కాజీపేట పట్టణాలకు ఒక నాలెడ్జ్ సెంటర్ గా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ డిప్యూటీ ఇంజనీర్ శ్రీ మధుసూదన్ రెడ్డి శ్రీ రామకృష్ణుల జీవిత చరిత్రను సవివరంగా వివరించి సత్యానికి వారు ఇచ్చిన ప్రాధాన్యతను తెలియజేశారు. భగవాన్ శ్రీ రామకృష్ణు ల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గాంధీ మహాత్ముడు హరిజనోద్యమాన్ని చేపట్టారని తెలియజేశారు. ఆధ్యాత్మికత సిద్ధాంతాలలో, రాద్ధాంతాలలో ఉండదని అది ఆచరణాత్మకంగా ఉండాలని ఒక మనిషిని ఉన్నతమైన మనీషిగా తీర్చిదిద్దేదే మతం అని, మతానికి ఒక ఆచరణాత్మక విలువను చేకూర్చారని తెలియజేశారు. ప్రముఖ చార్టెడ్ అకౌంట్ శ్రీ చంచల్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి మనిషిలో, చరా చర జీవజాతిలో దైవాన్ని చూడాలనే శ్రీ రామకృష్ణుల ఆశయాలను పాటిస్తే ఈ ప్రపంచంలో ఎటువంటి కలహాలకు తావుండదని తెలియజేశారు. ప్రముఖ యోగా గురువు రిటైర్డ్ లెక్చరర్ శ్రీ వేదం సత్యం మాట్లాడుతూ పంచేంద్రియాలను అదుపులో ఉంచుకొని సాధన చేస్తే ఈ కలియుగంలో కూడా భగవంతుని దర్శించడం ఆచరణ సాధ్యమని భగవాన్ శ్రీ రామకృష్ణుల జీవితమే మనకు దిక్సూచి అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ సౌమిత్రి లక్ష్మణాచార్య గారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణులు జగద్గురు అని తన సాధనా సంపత్తిని మొత్తాన్ని తన ప్రియ శిష్యుడైన స్వామి వివేకానందకు ధారపోసి ఈ ప్రపంచానికి ముఖ్యంగా భారతదేశానికి నూతన జవసత్వాలను చేకూర్చారని తెలియజేశారు. నరేంద్రనగర్ తొమ్మిదవ తరగతి విద్యార్థి చిరంజీవి రాణా హర్షిత్ భగవాన్ శ్రీ రామకృష్ణుల అవతారంలో ఏకపాత్రాభినయాన్ని చక్కగా పోషించారు. సేవా సమితి భక్తులు నరేంద్ర దంపతుల కుమార్తె హాసిని సాంప్రదాయక నృత్యం ప్రదర్శన ఆహ్వానితులను ఎంతగానో అలరించింది. ఇప్పటికే సేవా సమితి ధర్మకర్త అయిన ఎన్నారై అరుసం రవీంద్రనాథ్ చెల్లెలు రేవతి సేవా మందిర్ నిర్మాణం కొరకు యాభై రూపాయల చెక్కును అందజేసి తమ దాతృత్వాన్ని చాటారు. అతిథులకు మూర్తి త్రయం జ్ఞాపికలు బహుకరించనైనది. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి జినుగు విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధికారి కేవీ రావు, కార్యదర్శి తిరుపతి రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస స్వామి, వరంగల్ వివేకానంద యువ చైతన్య మండలి వ్యవస్థాపకులు విష్ణు, సభ్యులు స్వరూప, రాధిక, అంజనీ దేవి, లక్ష్మీదేవి, అనిత, పార్వతి, వీణ, శైలజ, స్థానిక కాలనీ వాసి రిటైర్డ్ టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చివరగా భక్తులందరికీ ప్రసాద వితరణతో భక్త సమ్మేళనం జయప్రదమైంది.

# కుట్రపూరితంగానే తనపై లేనిపోని ఆరోపణలు

- తనకు న్యాయస్థానంపై పూర్తి నమ్మకం ఉంది
- ఒకరికి ద్రోహం చేయాలనే ఉద్దేశం తనకు ఏనాడూ ఉండదు
- విలేకరుల ముందు వివరాలు వెల్లడించిన రైతు ఎంఏ శుక్కుర్






మహేశ్వరం మార్చ్ 02 (నగరనిజం) :కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు సృష్టిస్తున్నారని మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన రైతు ఎంఎ శుకుర్ ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్లో తనపై నమోదైన కేసు వివరాలకు సంబంధించి మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు ఎమ్ ఏ శుక్కుర్ మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో తను ఎంతో కష్టపడి మహేశ్వరం మండల్ తుమ్మలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 378 సర్వే నెంబర్లో మూడు ఎకరాల 29 గుంటల భూమిని తను కొనుగోలు చేసినట్టు ఆయన తెలిపారు. తను చట్ట ప్రకారంగానే భూమిని కొనుగోలు చేశానని తెలిపారు. ఇలాంటి తప్పుడు కేసులు ఎదురవుతాయనే ముందుచూపుతోనే నాడు పేపర్ ప్రకటన సైతం ప్రచురించి (బహిరంగ ప్రకటన) భూమిని కొనుగోలు చేసినట్టు ఆయన మీడియాకు తెలిపారు. తను కూడా ఓ నిరుపేద రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినే కాబట్టి ఎవరిని మోసం చేయాలనే ఆలోచన తనకు లేదని ఆయన తెలిపారు. తనను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయాలనే దుర్బుద్ధితో కొందరు వ్యక్తులు కావాలని లేనిపోని కేసుల్లో ఇరికిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గత 30 సంవత్సరాలుగా అదే భూమిలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన ఆవేదన చెందారు. నేటికీ తన పేరు పైనే రైతుబంధు పడుతున్న విషయాన్ని ఆయన మీడియాకు వివరించారు. నకిలీ పత్రాలు సృష్టించే అవసరం తనకు లేదని కావాలంటే తన వ్యవసాయ పొలం చుట్టూ ఉన్న రైతులనుండీ సైతం వివరణ తీసుకొని చట్టప్రకారం కోర్టు తనకు న్యాయం చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు గాజుల కుమార్, జంగయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడి శివచరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మామిడి ప్రవీణ్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చి 2 నగర నిజం : యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ యువ నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను షాద్ నగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎస్. దయాకర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా నాయకుడు కాశిక్ రెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి ఎమ్మె రాఘవేందర్ బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు రూ, 51000/- భారీ విరాళం



షాద్నగర్ ప్రతినిధి మార్చి 2 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని ఎస్‌బీ పల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బీరప్ప మహంకాళి గుడి పునర్నిర్మాణంలో భాగంగా, తనవంతుగా ఎమ్మె రాఘవేందర్ (ఎమ్మె నారాయణ కుమారుడు), బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు, రూ. 51,000/- విరాళంగా కురుమ సంఘం పెద్దలకు అందజేయడం జరిగింది. సమాజ సేవలో మీ దాతృత్వం అందరికీ మార్గదర్శకంగా నిలిచే విధంగా మరిన్ని భగవంతుని కార్యాలలో నేటి యువత ముందు ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ అమర్నాథ్ గౌడ్ జన్మదిన వేడుకలకు హాజరైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కొత్తూరు మాజీ ఎంపీపీ జండగూడెం వేణుగోపాల్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 2 నగర నిజం హైదరాబాద్ లోని జస్టిస్ అమర్నాథ్ గౌడ్ జన్మదిన వేడుకలకు కొత్తూరు మాజీ ఎంపీపీ జండగూడెం వేణుగోపాల్ గౌడ్ హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కొత్తూరు. మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్ ఆకాంక్షించారు.

# చందానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కె. అంబీర్ దాస్ పదవీ విరమణ అభినందన సభ



మొయినాబాద్, 02 (నగర నిజం): టి.ఎస్.జి.హెచ్.ఎం.ఎ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.గిరిధర్ గౌడ్ ఎస్.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు యు. పోచయ్య ఎం.ఇ.ఓ మొయినాబాద్ వెంకటయ్య ఎం.ఇ.ఓ. బాల్నగర్ హరిచందర్ నాయక్ పాల్గొన్నారు.జెడ్.పి.హెచ్.ఎస్. చందానగర్ లో సరితా బాయ్ అధ్యక్షతన కె అంబీర్ దాస్ జి.హెచ్.ఎమ్ పదవీ విరమణ అభినందన సభ ఉన్నత పాఠశాల చందానగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్రగెజిటెడ్ హెడ్ మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.గిరిధర్ గౌడ్ మాట్లాడుతూ.జి.హెచ్.ఎమ్ అంబీర్ దాస్ బడుగు బహీనవర్గాల విద్యార్థుల అభివృద్ధి కోసం తన 36 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని దారబోస్తే ,ప్రభుత్వం కనీసం పదవీ విరమణ తర్వాత ఉద్యోగికి వచ్చే బెన్ఫిట్స్ ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికే చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు వారికి వచ్చే బెన్ఫిట్స్ కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వం పదవీ విరమణ తర్వాత ఉపాధ్యాయులకు వచ్చే బెన్ఫిట్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా జి.హెచ్.ఎమ్ ప్రమోషన్స్ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇంచార్జి హెడ్ మాస్టర్ శ్రీమతి సరితా బాయ్ మాట్లాడుతూ.జి.హెచ్.ఎమ్. అంబీర్ దాస్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో టాయిలెట్స్,బెంచీలు,గ్రీన్ బోర్డ్స్,కంప్యూటర్లు,డైనింగ్ హాల్, సురక్షితమైన తాగునీరు వంటి మౌలిక వసతుల కోసం విశేషమైన కృషి చేశారని, పేద విద్యార్థుల అభివృద్ధి కోసం ఒక ఉపాధ్యాయునిగా, గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా అంబీర్ దాస్ అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చందానగర్,మోత్కుపల్లి సర్పంచ్ లు పూజారి సత్తమ్మ రవి ,రత్నం ,పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, జక్కని బందయ్య,లక్ష్మణ్ ,జలీల్,వెంకటస్వామి,సునీత,రాథోడ్, ధనలక్ష్మి,జైపాల్ రెడ్డి, శ్రీవాణి,గోపాల్, నర్సింలు,ఎ.ఎ.పి.సి. చైర్మన్ స్వప్న,ఎస్.ఎం.సి.మాజీ చైర్మన్ మల్లేష్, లింగం,యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ముగిసిన శ్రీశివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు


- బ్రహ్మోత్సవాలకు సహకరించి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- శ్రీ శివగంగ దేవాలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్






మహేశ్వరం మార్చ్ 02 (నగరనిజం) :శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా శ్రీ శివగంగా రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని సహకరించిన సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పటిష్టంగా భారీ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందితో పాటు డిసిపి సునీత రెడ్డి సిఐ వెంకటేశ్వర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





ఖమ్మం : మార్చి 2, ( నగర నిజం ప్రతినిధి): ఎదులాపురం మరియు ఖమ్మం రూరల్ మండలం,పోలేపల్లి గ్రామాల్లో పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల కృష్ణవేణి ఎదులాపురం మున్సిపల్ నాయకులు కొక్కు.రాజు కిషన్ ఖమ్మం రూరల్ మండల నాయకులు ఆదేపు ఆంజనేయులు చారి తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం : మార్చి 2, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లా కోదాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచెర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లోని తన నివాసంలో ఆదివారం విడుదల చేసారు ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల లో మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ మరియు కోదాడ శాఖ లను అభినందించారు . ఈ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి మేధర మెట్ల సుబ్బయ్య సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు .

# వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పదవి విరమణ

- వెంకటేశ్వర్లు పదవి విరమణ వీడ్కోలు సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం : మార్చి 2, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్ నందు సత్తుపల్లి సదాశివునిపేట గ్రామంలో పశువైద్యశాలలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమేనని రాయల నాగేశ్వరరావు అన్నారు.. వెంకటేశ్వర్లు విధులపరంగా పనిచేసి పలువురి మన్ననలు పొందారాన్నారు.. వివిధ గ్రామాలలో పశువైద్యసేవాలు అందించి రైతుల మనసులో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.. పదవి విరమణ అనంతరం వారి జీవిత కాలంలో వారి ఆయురారోగ్యం పట్ల శేష జీవితం గడిపేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు.. అనంతరం తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, అతని సతీమణి భవానీ ను శాలువా పూలమాలలతో సత్కరించారు..

# పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి



కొల్లాపూర్ మార్చి 2 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానుగల్ మండల పరిధిలోని కేతేపల్లి గ్రామ మాజీ వార్డ్ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త మొలాలి గత 20 రోజుల క్రితం బైక్ పై నుంచి కిందపడి కాలు ప్యాక్చర్ కావడంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మౌలాలి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జ్యోతి నందన్ రెడ్డి, అడ్వకేట్ రవికుమార్, వెంకటయ్య నాయుడు, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బంటారం శ్రీనివాస్ గౌడ్ మనమరాలు

## ధ్రితి జన్మదిన వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్







షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 2 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామానికి బంటారం శ్రీనివాస్ గౌడ్ మనుమరాలు, మరియు షాద్ నగర్ అల్లుడు కార్తీక్ గౌడ్, అనూష కూతురు, ధృతి జన్మదిన వేడుకలు హాజరైన మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విటల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, బంటారం మల్లేష్ గౌడ్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, చేగుర్ మాజీ వార్డు సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, పెబ్బే శ్రీశైలం, పెబ్బే రవితేజ, చేగుర్ రేషన్ డీలర్ శ్రీనివాస్ గౌడ్, ఎం రాజు గౌడ్, ఎస్ శ్రీనివాస్ గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, గొల్లపల్లి రాజు, మొగిలిగిద్ద జగన్ గౌడ్, యం రాఘవేందర్ గౌడ్, కే రాజు గౌడ్, బి శ్రీకాంత్ గౌడ్, అన్నారం మహేష్ గౌడ్, బి నరసింహ గౌడ్, ఎం దేవేందర్ గౌడ్, ఎస్ శేఖర్ గౌడ్, వెంకట్ చారి, మరియు చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విటల్, ఎస్ శేఖర్ గౌడ్, గారెలు జంగయ్య, గారెల గోపాల్, మంకాల శ్రీను, గోస్తి రవి, బి కృష్ణ గౌడ్, బి నరసింహ గౌడ్, రాంబాబు, కావాలి రంజిత్, మరియు మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, బంటారం కృష్ణ గౌడ్, గునుగుర్తి రాజశేఖర్, బంటారం శ్రీకాంత్ గౌడ్, బి రాజు గౌడ్, బంటారం వెంకటేష్ గౌడ్, కావలి శంకర్, మంగలి మహేష్, బి నరసింహ గౌడ్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో రూ.879.80 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

- ఫలించిన ఎమ్మెల్యే కృషి భారీ నిధులతో నియోజకవర్గానికి అభివృద్ధి
- సహకరించిన సీఎంకు వివిధ మంత్రులకు కృతజ్ఞలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి






వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 3 ప్రతినిది (ఎర్రమను బాలరాజు)వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆదివారం నాడు సీఎం పర్యటన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం మరియు మండలములలో రూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 510 కోట్లు, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, రూ. 35 కోట్ల వ్యయంతో సి.ఆర్.ఆర్. రోడ్ల పనులు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 12.60 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్




వనపర్తి జిల్లా: నగర నిజం వనపర్తి మార్చి – 02: ప్రతినిధి (ఎర్రమను బాలరాజు) వనపర్తి జిల్లా కేంద్రంతో. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి వనపర్తిలో ఆదివారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు పర్యటిస్తున్నందున పోలీసులు గట్టిభద్రతా చర్యలు తీసుకున్నారు. వనపర్తి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల,ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పర్యవేక్షణలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో సీఎం పర్యటన ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ గారు అన్నారు.సిఎం పర్యటన విజయవంతంగా బందోబస్తు నిర్వహించిన ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## పలు వివాహ ,శుభకార్యక్రమలల్లో పాల్గొన్న బంటారం మల్లేష్ గౌడ్




షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 2 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామానికి చెందిన పలు శుభకార్యక్రమలల్లో బంటారం మల్లేష్ గౌడ్ గారు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమం గొల్లపల్లి అంజయ్య, మరికల్ ప్రశాంత్ గౌడ్, అర్ ప్రభాకర్ గౌడ్, నర్సింగ్ రావు, సోల్వెట్ అభి గౌడ్, అన్నారం సురేష్ గౌడ్, ఎం రాజు గౌడ్, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ గ్లోబల్ హీరో

ఐ ఐ టిలలో బ్యాక్ బెంచ్ లె ఉంటాయి,బ్యాక్ బే%శీ%చేర్ లు ఉండరు
ఐ ఐ టి విద్యార్థులు, టీచింగ్ సిబ్బంది నాకు అతిధులు, మిమల్ని పార్లమెంట్ కు ఆహ్వానిస్తున్న
సృజనాత్మకత, ఆవిష్కరణలె భారత్ పెట్టుబడి
శాస్త్ర, సాంకేతిక రంగాలె భారత్ ను శాసిస్తున్నాయి
అర్థవంతమైన పరిశోధనలకు మూలం ఐ ఐ టి లు
కృత్రిమ మేధా నూతన శకానికి నాంది, ఒక నూతన విప్లవం
విద్యార్థులు భారత దేశ వారసత్వాన్ని అభివృద్ధి చేయాలి
ప్రశ్నలు అడగడం ,ప్రశ్నలకు సమాధానాలు వెతకడం విద్యార్థులు నేర్చుకోవాలి
విలువలతో కూడిన విద్య అవసరం
విద్యార్థులు ఆలోచన శక్తి ని పెంచుకోవాలి, మానవత్వాన్ని అలవరుచుకోవాలి
ఈ ఐ ఐ టి లో 5000 మంది విద్యార్థులకు,600 మంది టీచింగ్ సిబ్బందికి ప్రపంచాన్ని మార్చే శక్తి ఉంది
టెక్నాలజీని గ్రామీణ ప్రాంతాలకు చేరావేయాలి గ్రామీణ ప్రాంతాలనుంచి అందుకోవాలి
విద్యార్థి జీవితం లో మార్పు ముఖ్యం , స్థిర లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి
చంద్రయాన్ -2 ,3 సమయం లో భారత్ ఎన్నో సవాళ్లు ఎదుర్కొని విజయవంతం చేశాం
విద్యార్థుల పెట్టుబడి సృజనాత్మకత,ఆవిష్కరణలు
వ్యాపార, పారిశ్రామిక వేత్తలు ఎదగాలి
భారత్ వివిధ భాషల నిలయం,పార్లమెంటు లో అన్ని భాషలు ట్రాన్స్లేట్ అవుతున్నాయి
సోషల్ మీడియా చాలా శక్తి వంతంగా తయారు అయింది
బ్యాంకింగ్ ,డిజిటల్ ఇండియా సేవలో దేశం ముందుకు పోతుంది
విమర్శలకు లోను కావొద్దు... విమర్శను ఆదర్శంగా తీసుకోవాలి
ఉప రాష్ట్రపతి జగదీష్ దన్కర్




మెదక్ బ్యూరో/ నగర నిజం సంగారెడ్డి జిల్లా : హైదరాబాద్ ఐఐటి నీ ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్, శ్రీమతి సుదేశ్ దన్కర్ సందర్శించారు. సాంకేతిక విద్య ప్రగతి గురించి విద్యార్థులు అధ్యాపకులతో ముచ్చటించారు. ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఆవిష్కరణలు, పరిశోధనలపై, ఆర్థిక వ్యవస్థ పలు అంశాలను విద్యార్థులతో ఉపరాష్ట్రపతి పంచుకున్నారు. విభిన్న భాషలు, సంస్కృతల నేపధ్యం భారతదేశం... 5 వేల సంవత్సరాల పూర్వం నుంచి భారతదేశం మేదో పరంగా ఉన్నతంగా ఉందన్నారు. ఐఐటీల శాస్త్రయ పరిశోధనలతో 20 కోట్ల మంది రైతులకు నేరుగా బ్యాంకుల్లో ... ప్రోత్సాహం పొందుతున్నారని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలతో డిజిటల్ మార్కెటింగ్ అభివృద్ధి చెందిందన్నారు. విద్యార్థులు సృజనాత్మకతపై దృష్టి సారించాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం ఒక గ్లోబల్ లీడర్ గా ఎదగాలన్నారు. విద్యార్థులు ఐఐటీ ల విద్యార్థులు, అధ్యాపకులు తనకు అతిధులని... పార్లమెంటును సందర్శించాలని కోరారు. చంద్రయాన్ తొలిదశలో విఫలమైనప్పటికీ.. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని విజయవంతం చేశామన్నారు. ఐఐటీ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా రాణించాలన్నారు. ఐఐటి ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు .గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఐఐటీ చైర్మన్ బివి మోహన్ రెడ్డి, ఐఐటి డైరెక్టర్ బీ ఎస్ మూర్తి, పార్లమెంటు సభ్యుడు.. ఎం రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు మొక్క నాటారు, జ్యోతి ప్రజ్వలన చేశారు అని పెట్టండి, ఐ ఐ టి వారు శాలువా , బుద్ధుని ప్రతిమ తో ఉప రాష్ట్రపతి దంపతులను, గవర్నర్ ను సత్కరించారు.

## వేసవి కాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సాయిబాబా



మెదక్ బ్యూరో/ నగర నిజం సిద్దిపేట : శనివారం ముషారఫ్ అలీ ఫరూకి విద్యుత్ శాఖ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో వైసవికాలంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా పై తగు ఆదేశాలు జారీ చేశారు. సిద్దిపేట పట్టణంలోని జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం నుండి ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న విద్యుత్ శాఖ డైరెక్టర్ సాయిబాబా మాట్లాడుతూ టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీ ఫారుకి ఆదేశాల మేరకు ముఖ్యంగా రైతాంగానికి విద్యుత్ సమస్య లేకుండా చూస్తున్నామన్నారు. అలాగే డొమెస్టిక్, కమర్షియల్, ఇండస్ట్రియల్ కన్స్యూమర్ అందరికీ నిరంతరం నాణ్యమైన విద్యుత్ను సరఫరా చేస్తామని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. దీంతో అప్పటికప్పుడే విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ మేరకు జిల్లాలను విద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి చంద్రమోహన్, డివిజన్ ఇంజనీర్లు రామచంద్రయ్య, సుధీర్, బిక్షపతి, విద్యుత్ అధికారులు ఉన్నారు

## వనపర్తి పర్యటనకు విచ్చేసిన

- సీఎంకు స్వాగతం పలికి పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనీ
- దేవరకద్ర నియోజకవర్గానికి అభివృద్ధి పై చర్చించి నిధులు మంజూరు చేయాలని కోరిన
- ఎమ్మెల్యే జి: మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్)






వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 2 ప్రతినిధి (ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లాలోని ఆదివారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారనికి విచ్చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్) ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్) ముఖ్యమంత్రి ని కలిసి కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో డిగ్రీ కాలేజీ ను మరియు ఉర్దు మీడియం జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని.దేవరకద్ర నియోజకవర్గం లోని మూడు ( కొత్తకోట, దేవరకద్ర, భూత్పూర్) మున్సిపాలిటీల అభివృద్ధికి 200 కోట్ల నిధులు మంజూరు చేయాలని, మదనపురం మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలపడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన

- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- జరిగిన సంఘటనపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం





నాగర్ కర్నూల్ జిల్లా: నగర నిజం మార్చి 3 ప్రతినిధి (ఎ(్రమన్ను బాలరాజు)నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని ఆదివారం నాడు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు అధికారులతో జరిగిన సంఘటన గురించి తెలుసుకోవడం జరిగింది . సీఎం వెంట పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు. తొమ్మిది రోజులుగా నిర్విరామం గా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ ను సమీక్షించిన అనంతరం ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ పలు అంశాలను వివరించారు.గత ప్రభుత్వం పదేండ్ల పాటు ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనుల విషయంలో నిర్లక్ష్యం జరిగింది. నిధుల లేమి, విద్యుత్ సరఫరా నిలిపేసిన కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోయిన పనులను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరించాం.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టి, సంస్థకు బిల్లులు చెల్లించి, సాంకేతిక నిపుణులతో చర్చించి సమస్యలు పరిష్కరించాం. మిషనరీకి సంబంధించి స్పేర్ పార్ట్స్ అమెరికా నుంచి తెప్పించాం.నల్లగొండ జిల్లా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని చిత్తశుద్ధితో పనిచేస్తుండగా టన్నెల్ లో అనుకోని ప్రమాదం సంభవించింది. ఇలాంటి విపత్తు సమయాల్లో అందరం ఐక్యంగా పనిచేయాలి. ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా..బాధిత కుటుంబాలపై సానుభూతి చూపించి వారిని ఆదుకోవాలి. ఇండియన్ ఆర్మీ, టన్నెల్ నిపుణులు సహా 11 విభాగలు సహాయక చర్యల్లో పనిచేస్తున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారో ఇప్పటికీ ఒక అంచనాకు రాలేదు. ఈ సమస్య ఒక కొలిక్కి రావడానికి మరో రెండు, మూడు రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారు, కన్వేయర్ బెల్ట్ పాడవడంతో లోపల మట్టిని బయటకు తరలించడం ఇబ్బందిగా మారింది. రేపటిలోగా కన్వేయర్ బెల్ట్ ను రిపేర్ చేస్తే లోపల ఉన్న మట్టిని బయటకు తరలించడం సులువు అవుతుంది.ఆ ఎనిమిది మంది లోపల ఎక్కడ చిక్కుకుపోయారో, ఎక్కడ మిషనరీ పాడైపోయిందో అధికారులు ఇంకా పూర్తిస్థాయి అంచనాకు రాలేదు. ప్రమాదం జరిగిన రోజు నుంచి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష చేశాం. ఇది ఒక విపత్తు.మనందరం ఏకతాటిపై నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.ప్రపంచంలోనే అతిపెద్ద టన్నెల్ ఇది. మేం మనోధైర్యం కోల్పోలేదు. ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలను ఆదుకోవడంతో పాటు ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఈ సమస్య పరిష్కరించేందుకు అవసరమైతే రోబోలను ఉపయోగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలనే పట్టుదలతో ఉంది. అని ముఖ్యమంత్రి తెలిపారు.

# శంషాబాద్ ఎస్సైగా పదవీ విరమణ చేసిన తిరుపతిరావు

- సైబరాబాద్ సీపీ కార్యాలయంలో పదవీ విరమణ చేసిన తిరుపతిరావు
- తిరుపతిరావును అభినందించిన సీపీ అవినాష్ మహంతి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్,అడిషనల్ డీసీపీ రామ్ కుమార్,ఏసిపి శ్రీనివాసరావు, రూరల్ సీఐ నరేందర్ రెడ్డి
- 42 ఏళ్లపాటు ప్రజలకు సేవలు అందించిన ఎస్ఐ తిరుపతిరావు





రాజేంద్రనగర్, మార్చి 2(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వర్తించిన తిరుపతిరావు ఆదివారం నాడు పదవీ విరమణ చేశారు. పోలీసు శాఖలో వివిధ హోదాల్లో 42 ఏళ్ల పాటు ప్రజలకు సేవలు అందించిన ఎస్సై తిరుపతరావు ను సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు తో పాటు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి అభినందించారు.1984 లో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధుల్లో చేరిన తిరుపతిరావు.... 1987 వరకు అక్కడ విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత 1987 లో బాలానగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన తిరుపతిరావు 1990 వరకు అక్కడ విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత 1990 లో విద్యుత్ సౌధ కు బదిలీ అయిన ఆయన...2000 సంవత్సరం వరకు విజిలెన్స్ విభాగంలో బాధ్యతలు నిర్వర్తించారు. అటు తర్వాత 2000 సంవత్సరంలో శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన తిరుపతిరావు... 2004 వరకు ఇక్కడ పదవి బాధ్యతలు నిర్వర్తించారు.2004 లో శంషాబాద్ నుండి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన ఆయన.... రెండేళ్ల పాటు 2006 వరకు అక్కడ పదవిలో కొనసాగారు. ఈ తరుణంలో 2006లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన తిరుపతిరావు... స్పెషల్ బ్రాంచ్ (జీడిమెట్ల) కు బదిలీ అయ్యారు. ఈ మేరకు 2006 నుండి 2012 వరకు స్పెషల్ బ్రాంచ్ లో హెడ్ కానిస్టేబుల్ గా బాధ్యతలు నిర్వర్తించిన తిరుపతిరావు....2012 లో ఏఎస్ఐ గా పదోన్నతి పై బాలానగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ మేరకు 2012 నుండి 2015 వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వర్తించిన ఆయన 2015 లో పేట్ బషీరాబాద్ పీఎస్ కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో 2015 నుండి 2017 వరకు రెండేళ్ల పాటు అక్కడ పదవీ బాధ్యతలు నిర్వర్తించిన తిరుపతిరావు....2017 లో ఎస్సైగా ప్రమోషన్ వరించింది. దీంతో ఆయన 2017 లో ఎస్ఐగా బాలానగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఏడాది కాలం పాటు ఎస్ఐగా బాలానగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తించిన ఆయన....2018 లో సీసీఎస్ కు బదిలీ అయ్యారు. ఈ మేరకు 2018 నుండి 2023 వరకు సీసీఎస్ లో ఎస్సైగా పదవీ బాధ్యతలు నిర్వర్తించిన తిరుపతిరావు...2023 లో శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎస్సైగా పదవీ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన ఆదివారం నాడు సర్వీస్ పూర్తి కావడం పదవీ విరమణ చేశారు. కానిస్టేబుల్ గా విధులు ప్రారంభించి 42 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో సుదీర్ఘకాలంగా ప్రజలకు సేవలు అందించిన ఎస్ఐ తిరుపతిరావు ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు తో పాటు సీఐ నరేందర్ రెడ్డి అభినందించారు. ఎలాంటి మచ్చ లేకుండా 42 ఏళ్ల పాటు సుదీర్ఘకాలంగా ప్రజలకు సేవలు అందించిన తిరుపతిరావు పోలీసు శాఖలో అందరికీ ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో తిరుపతిరావుకు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఎస్సై తిరుపతిరావు సేవలు మరువలేనివి - సీఐ నరేందర్ రెడ్డి

- పదవీ విరమణ చేసిన తిరుపతిరావును ఘనంగా సన్మానించిన సీఐ నరేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది






రాజేంద్రనగర్, మార్చి 2(నగరనిజం ప్రతినిధి): శంషాబాద్ రూరల్ ఎస్సైగా తిరుపతిరావు అందించిన సేవలు మరువలేనివని ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కొనియాడారు. పోలీసు శాఖలోని ప్రతి ఒక్కరూ తిరుపతిరావు ను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని ఆయన సూచించారు. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా ఇంతకాలం పనిచేసిన తిరుపతిరావు ఆదివారం నాడు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన తిరుపతిరావును శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన తిరుపతిరావు ను సిఐ నరేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. 42 ఏళ్ల పాటు సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు అందించిన తిరుపతిరావు అందరికీ ఆదర్శప్రాయుడని సీఐ నరేందర్ రెడ్డి కొనియాడారు. పోలీసు శాఖలో విధుల్లో చేరడం ఒక ఎత్తు అయితే పదవీ విరమణ చేయడం మర్చిపోలేని అనుభూతి అని ఆయన పేర్కొన్నారు. పోలీసు శాఖలోని ప్రతి ఒక్కరూ తిరుపతిరావును ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు. 42 ఏళ్ల పాటు పోలీసు శాఖలో సుదీర్ఘంగా సేవలందించి పదవీ విరమణ చేసిన తిరుపతిరావు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ రూరల్ ఎస్సై లు నరసింహారావు, భాస్కర్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బండలేమూరులో ఏసీపీ మార్నింగ్ వాక్

- గంజాయి, ఆన్ లైన్ గేమ్ లపై అవగాహన



ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) : యువత చేతుల్లోనే ఉజ్వల భవిష్యత్ ఉందని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కావధన్నారు. మంచాల మండల పరిధిలోని బండలేమూర్ గ్రామంలో ఆదివారం ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్, సైబర్ క్రైమ్, తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఆన్ లైన్ గేమ్ లకు అలవాటు బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి ఆన్ లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫోన్ లో ఎలాంటి లింకులు, ఓటీపీలు ఎవరికి చెప్పోద్దన్నారు. బైక్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ఉన్నత చదువులపై దృష్టి సారించాలన్నారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమాన స్పధంగా వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎలాంటి గొడవలకు తావివోద్దన్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి,భద్రతలకు కృషి చేయాలని కోరారు. అనంతరం యువకులు, మహిళలు ఏసీపీ రాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. మార్నింగ్ వాక్ లో ఆయన వెంట ఏఎస్ఐ సతీష్ కుమార్, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ' చేదోడు,వాదోడుగా ఉంటా... అధైర్య పడొద్దు '

- నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్
- రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు పరామర్శ



ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) : వివిధ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ పరామర్శించి చేదోడు,వాదోడుగా ఉంటానని ధైర్యాన్ని నింపారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి కరుణాకర్, కంధికంటి ప్రవీణ్, యంజాల ఈశ్వరయ్య, ముచ్చర్ల లక్కీ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రులల్లో చికిత్స తీసుకుంటున్నారు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ ఆదివారం క్షతగాత్రులను పరామర్శించి వైద్య ఖర్చు నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజునాయక్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలలో గాయపడటం బాధాకరమన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి చేదోడు,వాదోడుగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని భరోసాను కల్పించారు. కష్టాల్లో,ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తమ వంతు అండగా నిలుస్తానని తెలిపారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలకు వీఆర్ ఫౌండేషన్ బాసటగా నిలుస్తుందన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. గాయపడిన వారికి ఆ భగవంతుడు త్వరగా మంచి ఆరోగ్యాన్ని కలగజేయాలని ఆయన వేడుకున్నట్లు చెప్పారు. అనంతరం క్షతగాత్రుల కుటుంబాలు డాక్టర్ రాజునాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి యాంజాల చంద్రకాంత్, బీఆర్ఎస్వి మండల ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, సీనియర్ నాయకులు వెంకటేష్, మూలి శివ, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలి

- యువకులంతా కలిసికట్టుగా మెలగాలి
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్
- అయ్యవారిగూడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ అన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడలో రూప్లిబాయి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఏపీఎల్ సీజన్ - 5 క్రికెట్ టోర్నమెంట్ ను నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ ముఖ్య అతిథులుగా హాజరై గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని యువతకు సూచించారు. యువతకు చదువులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువతలోని నైపుణ్యాలను బయటకు తీయవచ్చని తెలిపారు. గెలుపోటములు ఆటల,పోటీల్లో సహజం అన్నారు. ఎప్పుడు కూడా ఆటల పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని యువతకు సూచించారు. యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలతో యువత క్రమశిక్షణతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. క్రీడాకారులకు తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వీఆర్ ఫౌండేషన్ సేవలను మరింతగా విస్తృత పరుస్తామన్నారు. అనంతరం క్రికెట్ పోటీల ఆర్గనైజర్స్ డాక్టర్ రాజునాయక్ ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సుమన్, మండల గోపాల్, గణేష్ నాయక్, చందూ, మాజీ వార్డు సభ్యులు బుగ్గరాములు, కరుణాకర్ రెడ్డి, కిషన్, మహేష్, నరేష్, శివరాజ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గతాన్ని నెమరేసుకొని... ఆనందం పంచుకొని

- 25 ఏండ్ల కలయిక... అవదుల్లేని ఆనందం
- ఆప్యాయ పలకరింపులు... ఆత్మీయ కరచాలనాలు
- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) : ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు... భావోద్వేగ సన్నివేశాలు వెరసి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికయింది. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 2000 - 01 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో ఒకేచోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత కలుసుకొని చాలా ఉత్సహంగా గడిపారు. గతాన్ని నెమరేసుకొని ఆనందంగా గడిపారు. ముందుగా సరస్వతి ఫోటోకి దీపారాధన చేసి తరువాత చనిపోయిన ముగ్గురు మిత్రులకు నివాళి అర్పించారు. ఒకరితో ఒకరు గతాన్ని పంచుకున్నారు. నాటి గురువులు ప్రధానోపాధ్యాయులు అబ్బయ్య మాట్లాడుతూ... అన్నింటికీ మించిన బంధం స్నేహబంధం అని, కులమాతాలకు అతీతంగా ఉంటూ అందరూ కలిసి ఉండాలని ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు లింగప్ప మాట్లాడుతూ... విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు డేవిడ్ మాట్లాడుతూ... పోల్కంపల్లిలో ఉన్నత పాఠశాల లేక విద్యార్థులు రాయపోల్ గ్రామానికి వెళ్ళేవారని, అలాంటి పరిస్థితిలో రాఘవరావు చొరవతో 1994 లో ఇంత పెద్ద స్కూల్ నిర్మించి ఇచ్చిన మారంరాజు రాఘవరావుకి ఎల్లప్పుడు ఋణపడి ఉండాలని సూచించారు. తెలుగు పండిత్ బాలరాజు తన పదునైనా మాటలతో తెలుగు పద్యాలు పాడి వినిపించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సమస్యలు, విద్యా వ్యవస్థ మెరుగుపడడానికి గవర్నమెంట్ స్కూల్ పునర్జీవన కోసం అందరూ కలసి తోడ్పాటు అందించాలన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువద్దన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడాలనే నిర్ణయం తీసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత ఒకేచోట చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అనంతరం అలనాటి గురువులకు జ్ఞాపికలు అందజేసీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఆంజనేయులు, రాజు, జగదీష్, సురేష్, వెంకటేష్, రవీందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దార్థ కళాశాలలో విజయవంతంగా ముగిసిన స్పోర్ట్స్ మీట్




ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండల సమీపంలోని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో క్రీడా అభిరుచి, శ్రద్ధ అనుభవాన్ని మరింత ప్రోత్సహించాలనే సంకల్పాన్ని వెల్లడించారు. ప్రతి క్రీడాకారుడు ప్రత్యేక శక్తిని కలిగి ఉండి, క్రీడలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి ఇతర రంగాలలో విజయానికి దోహపడతాయని తెలిపారు. ఆటల పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలన్నారు. స్పోర్ట్స్ మీట్ లో ఇతర కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు కూడా చక్కటి ప్రతిభను కనబరిచారని తెలిపారు. కళాశాలలో నిర్వహించిన ఈ ఉత్సవం ద్వారా విద్యార్థులలో క్రీడా, ప్రేరణ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం ముఖ్య లక్ష్యంగా ప్రతిబింబించిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి స్పోర్ట్స్ మీట్ లు మరిన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, హెచ్ఓడీస్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సతీష్, డాక్టర్ కృష్ణ, అర్జునరావు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# 24 ఏండ్ల కలయిక... అవధుల్లేని ఆనందం

- ఆప్యాయ పలకరింపులు... ఆత్మీయ కరచాలనాలు
- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) : ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు... భావోద్వేగ సన్నివేశాలు వెరసి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికయింది. మంచాల మండల పరిధిలోని రంగాపూర్ జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 2001- 02 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం యాచారం మండల పరిధిలోని గున్గల్ క్రాస్ రోడ్డులోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఒకేచోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు 24 సంవత్సరాల తరువాత కలుసుకొని చాలా ఉత్సహంగా గడిపారు. గతాన్ని నెమరేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరితో ఒకరు గతాన్ని పంచుకున్నారు. నాటి గురువులు ప్రేమాకర్ రెడ్డి, అజామ్ ఖాన్, అక్బర్, గోవర్ధన్, దిలీప్ రెడ్డి, గురువారెడ్డి, యాదగిరి చారి, విల్సన్, దశరథ, సునీల్ కుమార్, శైలజలు మాట్లాడుతూ... అన్నింటికీ మించిన బంధం స్నేహబంధం అని, కులమతాలకు అతీతంగా ఉంటూ అందరూ కలిసి ఉండాలని ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలని సూచించారు. విద్యార్థులు వివిధ రంగాలలో, గొప్ప గొప్ప స్థానాలలో ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సమస్యలు, విద్యా వ్యవస్థ మెరుగుపడడానికి గవర్నమెంట్ స్కూల్ పునర్జీవన కోసం అందరూ కలసి తోడ్పాటు అందించాలన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువద్దన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా తోటి స్నేహితులకు అండగా నిలబడాలనే నిర్ణయం తీసుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత ఒకేచోట చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అనంతరం అలనాటి గురువులకు జ్ఞాపికలు అందజేసీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనంలో అలనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, చంద్రశేఖర్, సుజాత, జ్యోతి, విమల, ప్రశాంతి, గడ్డం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి




ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) : తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలో మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు యొక్క 88 వ జయంతి వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కాంగ్రెస్ రాష్ట్ర యువనాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దుద్దిల్ల శ్రీపాద రావు అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, మాజీ కౌన్సిలర్ కోషిక ఐలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, పూజారి శంకర్ గౌడ్, కుంటా గోపాల్ రెడ్డి, మేతరి దర్శన్, ముత్యాల రాజశేఖర్ రావు, బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక విస్తృత సమావేశం

- అసెంబ్లీలో ప్రత్యేక చట్టం కల్పించి స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేట్ ప్రాతినిధ్యం కల్పించాలి
- బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలి
- సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య




వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 3 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ,మున్సిపాలిటీ,మండల పరిషత్, జిల్లా పరిషత్లలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి లోని ఆదివారం నాడు జిల్లా మహిళా సమైక్య కార్యాలయంలో ని వనపర్తి జిల్లా విస్తృత సమావేశం పట్టణంలోని ఎన్ ఎచ్ సి కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కె ప్రభుస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారు.రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్లు,32 జిల్లా పరిషత్లు ఉన్నవి. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పంచాయతీ రాజ్ చట్టానికి మరియు మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి,ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018,తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లలో సవరణలు చేసి, ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి,మండల ప్రజా పరిషత్ లలో 1080 మందికి, జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయి.రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశం ఉంది.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు(నామినేట్ ) ప్రతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేస్తామని ప్రకటించడం జరిగిందని అన్నారు.రాష్ట్ర బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి,శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యం నర్సిములు, కోశాధికారి కె చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏ లక్ష్మి, భాగ్యలక్ష్మి,పి బంగారయ్య, మంగమ్మ, సహాయ కార్యదర్శులు కృష్ణవేణి, కె లక్ష్మి,రాధిక, స్వామి, రాములు, చిత్యమ్మ, యాదమ్మ,పార్వతి, వెంకటమ్మ,చెన్నమ్మ, బిచ్చలి, జ్యోతి లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# జనప్రియ మహానగర్ లోని 8వ ఎ బ్లాక్ లో సర్వసభ్య సమావేశం




నాదర్గుల్/నగర నిజం : జనప్రియ మహానగర్ లోని 8 వ ఎ బ్లాక్ లో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వాటర్ సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, అకౌంట్స్ గురించి భవిషత్ డెవోలోప్మెంట్ గురించి చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రవి చల్కె మాట్లాడుతూ వీలైనంత త్వరగా వాటర్ సమస్య లేకుండా చేద్దాం అని అన్నారు. అనంతరం ఉపాధ్యక్షులు రవీందర్ జంగాల మాట్లాడుతూ బ్లాక్ మొత్తం కొత్తగా పెయింటింగ్ వేయించాలని కమిటీ అనుకుందని దానికి ప్లాట్స్ యజమానులు కమిటీ వారికీ సహకరించాలని కోరారు. తదనంతరం ట్రెజరర్ త్రిమూర్తులు మాట్లాడుతూ మన బ్లాక్ డెవలప్మెంట్ కి ప్రతి ఒక్కరు సహకరించగలరని అన్నారు. కమిటీ సలహాదారులు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ డ్రైనేజీ, తాగే వాటర్, పెయింటింగ్ సమస్యలు పరిష్కారించడానికి సిద్ధంగా వున్నారని వారికీ ప్రతి ఒక్కరు సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కారిక్రమంలో అడ్వైసర్ మనోజ్, సలహాదారులు శ్రీనివాస్, దేవి, సునంద, లావణ్య, కరుణ, సౌమ్య, చక్రి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపురం రోడ్ నెంబర్ 4లో ఘనంగా పవర్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం





ఆర్కేపురం/నగర నిజం :ఆర్కేపురం రోడ్ నెంబర్ 4 లో హనుమాన్ టెంపుల్ పక్కన సంతోషి మా రెసిడెన్సీలో నిర్వాహకులు ఓరల్ అండ్ మ్యాక్సిల్లోఫేషియల్ సర్జన్, ఇంప్లాంటోలజిస్ట్ డాక్టర్ నగేష్, ఎండోడానటిస్ట్, రూట్ కెనాల్ స్పెషలిస్ట్ డాక్టర్ మేఘన శర్మ నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన పవర్ డెంటల్ హాస్పిటల్ ఆదివారం నాడు ఎంతో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద అధునాతన పరికరాలతో డెంటల్ కు సంబంధించిన వైద్య సేవలు అనుభవజ్ఞులైన డాక్టర్స్ చేత అందుబాటు ఫీజుతో అందించబడతాయని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు గూగుల్లో పవర్ డెంటల్ అని టైప్ చేస్తే తెలుస్తాయని, ఫోన్ ద్వారా అయితే 8686210205, 80196 56546 నెంబర్లకు డయల్ చేస్తే తెలుసుకోవచ్చని తెలిపారు.

# కరాటే విద్య ఆత్మరక్షణ కోసమే కాదు ఆత్మ విశ్వసాన్ని కూడా పెంచుతుంది

- ఎస్ ఆర్ డిజి స్కూల్ ప్రిన్సిపాల్, హేమ
- ముఖ్యఅతిథిగా సినీ హీరో సుమన్, కరాటే రాజు, బ్లాక్ బెల్ట్ వి. నరేందర్ తదితరులు




నగరనిజం/: దిల్ సుఖ్ నగర్:చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు ఆట పాట విషయంలోనూ వారికి అవగాహన కల్పిస్తూ అలాంటి కార్యక్రమాలను రూపొందిస్తూ ముందు వరుసులో నిలిచింది ఎస్ ఆర్ డిజి స్కూల్ దిలసుఖనగర్ బ్రాంచ్. ఇక పిల్లలకి కరాటే విద్యలు మెలుకువలు నేర్పే విధంగా వారికి కరాటే మాస్టర్ సంపత్ గారి శిక్షణలో కరాటే లో విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన క్రీడా సంపత్తిని పెంచుతూ వారిలో క్రీడా నైపుణ్యాన్ని ఆవిష్కరించారు కరాటే మాస్టర్ సంపత్. ఈ సందర్భంగా ఎస్ ఆర్ డిజి స్కూల్ ప్రిన్సిపల్ హేమ మాట్లాడుతూ, శ్రీ డిజి స్కూల్ ఒక విద్యా విధానంలోనే కాదు విద్యార్థినీ విద్యార్థుల్లో స్కిల్ డెవలప్మెంట్ కూడా సరైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే కరాటే లో పిల్లలకు ముఖ్యంగా ఆడపిల్లలకి ఆత్మ సంరక్షణ కోసం కరాటే విద్యను కచ్చితంగా ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి తల్లిదండ్రి నేర్పాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా సినీ హీరో కరాటే మాస్టర్ సుమన్, కరాటే రాజు, బ్లాక్ బెల్ట్ వి.నరేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి: ఎంపీ



నాగోల్ మార్చి 2 (నగరనిజం ): వైద్యరంగం అతి పవిత్రమైనదని సేవా దృక్పథ భావంతో వైద్య సేవలు అందించాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధి ఆనంద్ నగర్ రోడ్ నెంబర్ 2 లో ఆదివారం శ్రీనివాస చిల్డ్రన్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ తో కలిసి ప్రారంభించారు. డాక్టర్ శ్రీనివాస్ బాబు మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి ఉస్మానియా క్యాంపస్లో ఎంబిబిఎస్ పూర్తి చేసి పీడియాట్రిషన్ గా సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ,నాగోల్ బండ్లగూడ ఆనంద్ నగర్ రోడ్ నెంబర్ 2 లో 24 గంటలు ఎమర్జెన్సీ సేవలతో అన్ని అధునాతన ల్యాబ్ తో చిల్డ్రన్ హాస్పిటల్ ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సామాన్యులకు అందుబాటు ధరలతో సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ ఆనర్ గా నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు పాల్గొన్నారు.





Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

3 సోమవారం,మార్చి,2025

# ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అన్యువల్ డే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



నగరం నిజం: ప్రతినిధి,హయత్ నగర్ :హయత్ నగర్ డివిజన్లోని హుడా సాయి కాలనీలో ఉన్నటువంటి ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారు ఆటోనగర్ లోని కర్నాటి గార్డెన్ లో ఏర్పాటుచేసిన స్కూల్ అన్యువల్ డే కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారు పిల్లలకు కేవలం చదువు పైనే కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్ కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా మన పండుగలకు ఉన్న విశిష్టతను తెలియజేస్తూ ఎన్నో సాంస్కృతి సాంప్రదాయాల కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నానని, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారు గతా రెండు నెలల క్రితం నిర్వహించిన ,స్పేస్ ఫ్రెండ్స్ స్పేస్ సైన్స్ ఎక్స్పో లో తానే స్వయంగా పాల్గొనడం జరిగిందని, నేటి తరం పిల్లలకు ప్రాక్టికల్ నాలెడ్జ్ తో పాటు %ూ×% టెక్నాలజీ తప్పనిసరిగా అవసరమని పిల్లలకు చిన్నతనం నుండి ప్రాక్టికల్ నాలెడ్జ్ అందిస్తున్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సంస్థ సభ్యులను వారు అభినందించడం జరిగింది, ప్రతి స్కూల్ లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని వారు సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఆకాష్ , డైరెక్టర్ సాంబశివ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శీను, అధ్యక్షురాలు పార్వతి, మరియు స్కూల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్ కాలేజ్‌లో బ్లడ్ డొనేషన్ క్యాంప్




యాదాద్రి భువనగిరి జిల్లా/నగరనిజం: యాదాద్రి భువనగిరి జిల్లా, దేశ్ముఖిలోని విజ్ఞాన్ విద్యాసంస్థల సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా, అలాగే సీఈవో జన్మదినాన్ని పురస్కరించుకుని, విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు సహకారంతో, కాలేజీ సీఈవో బి. శ్రవణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుకుమార్, అన్ని విభాగాల అధిపతులు, డీన్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సూరప్ప తదితరులు హాజరయ్యారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో విద్యార్థులు, బోధకులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సీఈవో బి. శ్రవణ్ మాట్లాడుతూ, రక్తదానం వల్ల ప్రాణాలను కాపాడే అవకాశం కలుగుతుందని, ఈ తరహా సామాజిక కార్యక్రమాలకు విద్యార్థులు అధిక సంఖ్యలో ముందుకు రావాలని సూచించారు.క్యాంప్ విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ సభ్యులకు, బ్లడ్ బ్యాంకు ప్రతినిధులకు, ఇతర స్టాఫ్‌కు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.




# శ్రీ సాయి నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం గ్రంథాలయాన్ని ప్రారంభించిన మల్‌రెడ్డి రాంరెడ్డి



నగర నిజం:ప్రతినిధి,నాగోల్ :నాగోల్ డివిజన్‌లోని శ్రీ సాయి నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గౌరవ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాగోల్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్, హాజరయ్యారు.ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ%ొ% గ్రంథాలయాలు సామాజిక ఆవశ్యకత మాత్రమే కాకుండా, అన్ని వయస్సుల వారికి విజ్ఞానాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. సీనియర్ సిటిజన్ల కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయం వారికి సమాజంతో మరింత మమేకమయ్యేలా చేస్తుందని, పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహించడంలో ఈ తరహా గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.సాయి నగర్ లోని ప్రస్తుత సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటికి త్వరలోనే పరిష్కార మార్గం చూపేందుకు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా 44 కాలనీల వాసులు ఎదుర్కొంటున్న జీవో 118 సమస్యను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గతంలో డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో , ఎమ్మెల్యేగా ఉన్న మల్‌రెడ్డి రంగా రెడ్డి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాలతో కూడిన స్థలాన్ని క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జీవో 118 తీసుకొచ్చి కన్వీయన్స్ డీడ్‌తో పూర్తి హక్కులు అని చెప్పి గజానికి రూ. 250 లెక్కన నివాసితుల వద్ద ఫీజును వసూలు చేశారు. రిజిస్ట్రేషన్ చేసివ్వబడిన కన్వీయన్స్ డీడ్ లోపభూయిష్టంగా ఉండడం వలన అనేక కొత్త సమస్యలు తలెత్తాయి. కేవలం ప్లాటు క్రమబద్ధీకరించి, నిర్మాణాన్ని క్రమబద్ధీకరించకపోవడం వలన సమస్యలు వచ్చాయి.కావున పాత విధానాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలి అని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లువివరించారు. ముఖ్యమంత్రి గారికి ఈ సమస్యపై పూర్తి అవగాహన ఉందని అన్నారు.ఈ సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ స్థాయిలో ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, సురేందర్ రెడ్డి, %ూవీజ% డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, గ్రంథాలయ ఫోరం ప్రతినిధులు దయానంద్ రెడ్డి, శ్రీనివాస చార్యులు, రామచంద్రా రెడ్డి, కాలనీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రేవంత్, ఐలయ్య, మరియు కాంగ్రెస్ నాయకులు లోకేష్ రెడ్డి, జేబీ గౌడ్, అరుణ్, కిరణ్, శివ, స్థానిక నాయకులు, సీనియర్ సిటిజన్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేస్తే గుర్తింపు తప్పనిసరి డిప్యూటీ రీజినల్ మేనేజర్ జగన్



హయత్నగర్ /నగరనిజం: నేటి ప్రస్తుత పోటి ప్రపంచంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకుంటూ ఆర్టిసి ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వం, సంస్థ మధ్య అనుసదానం గా ఉంటూ సంస్థ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారు అని డిప్యూటీ రీజినల్ మేనేజర్ జగన్ అన్నారు. హయత్నగర్ 1 డిపోలో డిపో మేనేజర్ విజయ్ అధ్యక్షతన జనవరి నేల ఉత్తమ ఉద్యోగుల అభినందన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్తసంగించారు.ఇంకా ఈ కార్యక్రమం లో సహాయ మేనేజర్ లు విజయకుమారి, సత్తయ్య పాల్గొన్నారు.